# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 5 ఆగస్టు 2025 | పేజీలు 8


## నేను ప్రారంభించిన ఉద్యమానికి ఆయన అండగా నిలిచారు

### శిబు సోరెన్ మృతి పట్ల కేసీఆర్ విచారం

### ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు తీరని లోటు అని వ్యాఖ్య

### 2022లో ఆయన ఆశీస్సులు తీసుకున్నానని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**జేఎంఎం అధినేత, ఝార?ండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ, ఝార?ండ్ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటు అని ఆయన అన్నారు. శిబూ సోరెన్ చేపట్టిన ఝార?ండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి అని చెప్పారు. 2001లో టీఆర్ఎస్ పార్టీ స్థాపన సమయంలో హైదరాబాద్ లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆయనను ఆహ్వానించుకున్నామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో జేఎంఎం భాగస్వామిగా ఉందని... రాష్ట్ర ఏర్పాటు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం 2022లో ఝార?ండ్ లో శిబు సోరెన్ ను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నానని కేసీఆర్ తెలిపారు. శిబు సోరెన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుమారుడు, ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### పీసీఘోష్ కమిషన్ ప్రకారం.. మేడిగడ్డ లోపాలకు

## అన్నింటికీ మాజీ సీఎం కేసీఆరే బాధ్యుడు



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. సోమవారం (ఆగస్టు 04) సుమారు రెండు గంటల పాటు సాగిన మీటింగ్ లో పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టుపై చర్చ జరిగింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రిపోర్టు సారాంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు. మొత్తం 660 పేజీల రిపోర్టులోని ముఖ్యాంశాలను ప్రెస్ మీట్ మీడియాకు వివరించారు మంత్రి. పీసీ ఘోష్ కమిషన్ ప్రకారం.. మేడిగడ్డ లోపాలన్నింటికీ కారణంగా మాజీ సీఎం కేసీఆరేనని అన్నారు మంత్రి ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందు అప్పటి ప్రభుత్వం

-2లో

## బీసీ రిజర్వేషన్లు.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి కీలక ప్రకటన!

- 42 శాతం రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకే ఇస్తామంటే మద్దతిస్తామని స్పష్టీకరణ
- 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న రామచందర్ రావు
- బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదన్న రామచందర్ రావు




**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పినప్పుడు, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదని, పూర్తిగా బీసీలకే రిజర్వేషన్లు ఇస్తే తాము పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేదని విమర్శించారు.హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని ఆరోపించారు.42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మరని ఆయన అన్నారు.

## గచ్చిబౌలిలో పిడుగు... హడలిపోయిన ప్రజలు

- గచ్చిబౌలిలో తాటిచెట్టుపై పిడుగుపాటు
- ఖాజాగూడ ల్యాంకో హిల్స్ సర్కిల్ వద్ద ఘటన
- భారీ శబ్దంతో భయభ్రాంతులకు గురైన స్థానికులు
- పిడుగు ధాటికి మంటలు చెలరేగి కాలిపోయిన చెట్టు
- జనసంచారం తక్కువగా ఉండటంతో తప్పిన పెను ప్రమాదం



హైదరాబాద్ మహానగరంలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షం ఒక్కసారిగా భయానక వాతావరణాన్ని సృష్టించింది. నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలిలో భారీ శబ్దంతో పిడుగు పడటంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, గచ్చిబౌలి పరిధిలోని ఖాజాగూడ ల్యాంకో హిల్స్ సర్కిల్ వద్ద

-2లో

## ఎక్కడ కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగొద్దు: అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో సోమవారం (ఆగస్ట్ 4) భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో దాదాపు గంటన్నర పాటు కుండపోత వాన పడింది. ఆకాశానికి చిల్లు పడిందా అన్న మాదిరిగా భారీ వర్షం కురిసింది. వరుణుడు ఉగ్రరూపం చూపించడంతో నగరంలోని రోడ్లన్నీ నదులను తలపించాయి. భారీగా వరద నీరు రోడ్లపైకి చేరడంతో సిటీలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో సోమవారం (ఆగస్ట్ 4) రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సీఎం ప్రత్యేకంగా మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు

-2లో

# అరేయ్ తమ్ముడు.. ఈ సారి రాఖీ కట్టలేనేమో.. కన్నీళ్లు పెట్టిస్తున్న నవ వధువు లేఖ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉయ్యూరు: అబ్బాయి ఒక గ్రామంలో విలేజ్ సర్వేయర్. అమ్మాయిని ఇతనికి ఇచ్చి చేస్తే సుఖంగా ఉంటుందని ఆమె కుటుంబం నమ్మింది. అమ్మాయిని కూడా బాగా చదివించారు. ఒక ప్రైవేట్ కాలేజ్?లో ఆమె లెక్చరర్?గా పనిచేస్తోంది. ఇద్దరికీ పెళ్లి చేస్తే కలకాలం కలతలు దరిచేరకుండా పిల్లాపాపలతో సంతోషంగా జీవిస్తారని ఇరు కుటుంబాలు ఆకాంక్షించి ఇద్దరికీ పెళ్లి చేశారు. పెద్దలు కుదిర్చిన పెళ్లే కావడంతో వారి వైవాహిక జీవితంపై ఇరు కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానాలు లేవు. అయితే.. ఆ అమ్మాయి కుటుంబం ఊహించింది ఒకటి. ఆమె అనుభవించిన జీవితం మరొకటి. రెండిటికీ అసలు పొంతనే లేదు. ఒకరికొకరు నచ్చి అడుగులేసిన ఈ వైవాహిక బంధంలో పెళ్లైన నెల రోజులకే కలతలు రేగాయి. ఎన్నో ఆశలతో తనతో కలిసి ఏడడుగులు వేసిన ఆ 24 ఏళ్ల యువతికి నెల రోజులకే ఆమె భర్త నరకం చూపించాడు. మంచి వాడిగా అప్పటి దాకా కప్పుకున్న ముసుగు తీసేసి తనలోని శాడిస్ట్?ను భార్యకు పరిచయం చేశాడు. మద్యం తాగొచ్చి ఆమెను, ఆమె తండ్రిని నోటికొచ్చినట్లు అనరాని మాటలనేవాడు. ఆమెను తిట్టికొట్టి నరకం చూపించాడు. తన తలను మంచానికేసి కొట్టి.. వీపుపై పిడిగుద్దులతో దాడి చేసి శారీరకంగా టార్చర్ చేశాడు. తన కుటుంబానికి చెప్పలేదో.. సంసారం అన్నాక ఇలాంటివి సహజమని, సర్దుకుపోయి బతకాలని సలహా ఇచ్చారో స్పష్టత లేదు గానీ ఆరు నెలల పాటు భర్త శాడిజాన్ని ఆ నవ వధువు భరించింది. మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నా తనలో తాను కుమిలిపోయింది. ఇక.. ఆ నరకం తట్టుకోవడం తన వల్ల కాదని తనువు చాలించింది. ఎంతో ఇష్టమైన తన తమ్ముడికి జాగ్రత్త చెప్పి.. ఈ సారి నేను నీకు రాఖీ కట్టలేనేమో అని బాధపడుతూ తాను పడిన బాధలను, తన భర్త శాడిజాన్ని లేఖ రాసి ప్రాణం తీసుకుంది. కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామంలో ఈ ఘటన జరిగింది. విలేజ్ సర్వేయర్‌గా పని చేస్తున్న రాంబాబును పెళ్లి చేసుకున్న శ్రీవిద్య అనే 24 ఏళ్ల యువతి జీవితం ఇలా విషాదాంతంగా ముగిసింది. ఈ స్థితికి కారణమైన తన భర్త రాంబాబును, అతని కుటుంబసభ్యులను ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని లేఖ రాసి ఉరేసుకొని శ్రీవిద్య ఆత్మహత్య చేసుకుని చనిపోయింది.

## పీసీఘోష్ కమిషన్ ప్రకారం.. మేడిగడ్డ లోపాలకు

# అన్నింటికీ మాజీ సీఎం కేసీఆరే బాధ్యుడు

- మొదటి పేజి తరువాయి

నీటి లభ్యత కోసం ఎక్స్ పర్ట్ కమిటీని వేసిందనీ.. కానీ ఉద్దేశపూర్వకంగానే అప్పటి సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు రిపోర్టును తొక్కిపెట్టారని అన్నారు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి చెప్పిన కమిషన్ రిపోర్టులోని ముఖ్యాంశాలు:

ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు

పీసీ ఘోష్ కమిషన్ 660 పేజీల రిపోర్టు ఇచ్చారు

కాళేశ్వరం కోసం తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టారు..

అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం కూలింది

మేడిగడ్డ కుంగిన తర్వాత ప్రాజెక్టును పరిశీలించాం

2016లో మేడిగడ్డ బ్యారేజ్ అగ్రిమెంట్ జరిగింది

మేడిగడ్డ కుంగినప్పుడు సీఎం కేసీఆరే నీటిపారుదల శాఖ మంత్రి

నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ప్లానింగ్, డిజైన్, కన్ స్ట్రక్షన్ లోపాలున్నాయని రిపోర్టు ఇచ్చింది

మేడిగడ్డ కుంగడానికి కారణాలు చెప్పింది

కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ ప్లానింగ్, నిర్మాణం, మెయింటెనెన్స్ అన్నీ జరిగాయి

7 డిసెంబర్ లో మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి కమ్యూనికేట్ చేశాం

NDSA (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) టెక్నికల్ ఎక్స్ పర్ట్ కమిటీ ఇంక్వైరీ చేసింది

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం మూడు బ్యారేజీలలో నీళ్లు నిలిపే ఛాన్స్ లేదని రిపోర్ట్ ఇచ్చింది

2025 జులై 31 జస్టిస్ ఘోష్ రిపోర్టు ఇచ్చారు

660 పేజీల రిపోర్టును సమ్మరైజ్ చేసేందుకు ముగ్గురు మెంబర్ల కమిటీ వేశాం.

కేబినెట్ ముందు పెట్టి వివరించడం జరిగింది

కాళేశ్వరం కోసం అధికవడ్డీకి రూ.84 వేల కోట్లు ఖర్చు చేశారు

అధిక వడ్డీలకు NBFC ల దగ్గర అప్పు తెచ్చారు

తుమ్మిడిహెట్టి దగ్గర నీళ్లు లేవు.. అందుకే మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చడం అనే వాదనలో వాస్తవం లేదన్న ఘోష్ కమిషన్

2015లో ఆనాటి కేంద్ర జలవనరుల మంత్రి ఉమాభారతి.. తెలంగాణకు లేఖ రాసింది..

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి దగ్గరనీళ్లు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు

205 టీఎంసీల నీళ్లు ఉన్నాయని,75 శాతం నీటి లభ్యత ఉందని లేఖలో చెప్పారు

తుమ్మిడిహెట్టి దగ్గర నీళ్లు లేకనే మేడిగడ్డకు షిఫ్ట్ చేస్తున్నామనేది ఒక సాకు మాత్రమే

బీఆర్ఎస్ ప్రభుత్వం 5 మంది రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజినీర్ కమిటీ వేసింది..

వారు వేసిన కమిటీనే.. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం సరికాదని రిపోర్టు ఇచ్చింది..

డబ్బులు వృధా అవుతాయని కూడా చెప్పింది..

ఎక్స్ పర్ట్ కమిటీ రిపోర్టును తొక్కిపెట్టారు

అప్పటి సీఎం కేసీఆర్, నీటిపారుదల మంత్రి హరీష్ రావు.. ఉద్దేశపూర్వకంగానే రిపోర్టును నెగ్లెక్ట్ చేశారు..

సీడబ్లూసీ.. తుమ్మిడిహెట్టిదగ్గర, మేడిగడ్డ దగ్గర నీళ్లున్నాయని చెప్పింది..

కానీ తుమ్మిడెహెట్టి దగ్గర నీళ్లు లేవని ప్రాజెక్టును షిఫ్ట్ చేశారు

బ్యారేజీలు వాటర్ స్టోరేజీకి కాకుండా.. వాటర్ డైవర్షన్ కోసమే వినియోగిస్తాం

ఎక్కువ నీళ్లు ఎక్కువ రోజులు స్టోర్ చేయడంతో బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయి

పబ్లిసిటీ కూడా ఒక కారణం అని తేల్చిన ఘోష్ కమిషన్

ప్రతి చిన్న విషయంలో ఆ నాటి ముఖ్యమంత్రి రాజకీయ జోక్యం చేసుకోవడం కారణంగానే బ్యారేజ్ లు డ్యామేజ్ కు గురయ్యాయి

రీ ఇంజినీరింగ్ అనేది ఆనాటి ముఖ్యమంత్రి సొంత నిర్ణయాలే కారణం

# గచ్చిబౌలిలో పిడుగు... హడలిపోయిన ప్రజలు

- మొదటి పేజి తరువాయి

ఈ సంఘటన చోటుచేసుకుంది. అక్కడ ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకుకు ఎదురుగా ఉన్న ఓ తాటిచెట్టుపై ఉరుములతో కూడిన వర్షం మధ్యలో ఒక్కసారిగా పిడుగు పడింది. పెను శబ్దంతో పాటు వెలుగులు విరజిమ్మడంతో సమీపంలోని వాహనదారులు, స్థానిక నివాసితులు తీవ్రంగా భయపడ్డారు. ఏం జరిగిందో తెలియక కొందరు భయంతో పరుగులు తీశారు.

పిడుగుపాటు తీవ్రతకు తాటిచెట్టు పైభాగంలో మంటలు చెలరేగి, చెట్టు పాక్షికంగా కాలిపోయింది. వర్షం కురుస్తున్న సమయం కావడంతో జనసంచారం కాస్త తక్కువగా ఉంది. దీంతో ఎవరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగర నడిబొడ్డున ఇలాంటి ఘటన జరగడంతో స్థానికంగా కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది.

# ఎక్కడ కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగొద్దు: అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జీహెచ్ఎంసీతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వరద నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. రానున్న రెండు మూడు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

## జగన్ అంతపెద్ద పోస్టు పెట్టినా.. వంద మందికి కూడా చేరలేదు



**హైదరాబాద్ పెన్ పవర్:**నాయకుడన్నాక.. ప్రజల మధ్యకు రావాలి. వారితోనే ఉండాలి. ఇది పొలిటికల్‌గా నాయకులు చేయాల్సిన పని. కానీ.. వైసీపీ అధినేత జగన్.. వ్యవహారం వింతగా ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఆయన ప్రజల మధ్య కు వస్తే.. ఒక పెద్ద ఉపద్రవం వచ్చినట్టు వస్తున్నారు. వివాదాలు, విమర్శలు.. ఘర్షణలకు పెద్దపీట వేస్తు న్నారన్న వాదన.. ప్రజల్లో బలంగా పేరుకుపోయింది. ఇక, ఇంట్లోనే ఉండి కూడా.. ఆయన మీడియా ముందుకు రావడం లేదు. వచ్చినా.. తనదైన శైలిలో మాట్లాడుతున్నారే.. తప్ప.. ప్రజల సమస్యలను పెద్దగా ఫోకస్ చేయడం లేదు.

ఇక, తాజాగా ఆయన మళ్లీ %-%ఎక్స్%-%లోనే మాట్లాడుతున్నారు. సుదీర్ఘ పోస్టులు పెడుతున్నారు. రెండు రోజు లు కిందట 14 ప్రశ్నలతో సీఎం చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. అయితే.. దీనిని ఎంత మంది వీక్షించా రు? ఎంత మంది చదవారు? అంటే.. పట్టుమని 100 మంది కూడా లేరు. అంటే.. జగన్ అంతపెద్ద పోస్టు పెట్టినా.. వంద మందికి కూడా చేరలేదు. దీంతో ఆయన ప్రయత్నం ప్రయాసగానే మారిపోయింది. దీనివల్ల ప్రయోజనం లేదన్నది సొంత పార్టీ నాయకులే చెబుతున్నారు.

ప్రజల మధ్యకు రావాలి. వారి వాదన వినాలి. వారి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయాలి. ఎక్కడో పనులు చేసుకునేవారు.. పిట్ట పలుకులు ఏమేరకు వింటారు? ఏమేరకు చదువుతారు? అనేది కీలక నేత లు కూడా చెబుతున్నారు. ఒకవేళ బయటకు రావడం ఇబ్బందిఅయితే.. రెండు రోజులకు ఒకసారి తన సొంత మీడియాలోనే ఆయన మాట్లాడే అవకాశం ఉంది. అయినా.. జగన్ దానిని ఎప్పుడూ వినియోగించు కున్న సందర్భాలు లేనే లేవు. సీఎంగా, టీడీపీ అధినేతగా చంద్రబాబు తనకంటూ సొంత మీడియా లేకపోయినా.. మీడియాను వినియోగించుకునే విషయంలో దిట్ట.మరి సొంత మీడియా ఉండి కూడా.. జగన్ ఎందుకు వెనుకబడుతున్నారన్నది ప్రశ్న. పైగా.. ఆయన ఈ ఎక్స్‌నే నమ్ముకుంటే.. ప్రజలకు చేరువ కాకపోగా.. ప్రత్యర్థుల దూకుడు ముందు అవి విఫలం కూడా అవుతున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. సో.. మొత్తంగా జగన్ వ్యవహార శైలి మారాల్సిన అవసరం ఉందన్నది పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు ఆయన తన పద్ధతి మార్చుకుని ప్రజలకు చేరువ కాకపోతే.. ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరి వీటిని ఆయన ఎలా చూస్తారో చూడాలి. చిత్రం ఏంటంటే.. ఇప్పటికీ జగన్ మారలేదన్న టాక్ పార్టీలోనే వినిపిస్తోంది.

# అమీర్?పేట్ మైత్రి వనమా..? సముద్రమా..? ఏం వానరా బయ్.. పొట్టుపొట్టు కొట్టిందిపో..!

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ నగరంలో సోమవారం సాయంత్రం కుండపోత వాన కురిసింది. ఈ భారీ వర్షాలకు సిటీలోని మెయిన్ రోడ్లు నదులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అమీర్?పేట్ మైత్రివనం జంక్షన్ దగ్గర, మెట్రో స్టేషన్ చుట్టుముట్టూ సముద్రాన్ని తలపించింది. మోకాలి లోతు కాదు.. ఏకంగా నడుముల లోతు వరద నీరు జామ్ అయింది. అమీర్ పేట్ మెట్రో స్టేషన్ దగ్గర వరద నీళ్లు జామ్ అయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అమీర్ పేట్ చుట్టుపక్కల ఉండే పబ్లిక్ ఈ వీడియోలను చూసి బిత్తరపోయారు.

మునుపెన్నడూ లేని విధంగా ఆ స్థాయిలో వరద నీళ్లు నిలిచిపోవడంతో మైత్రివనం జంక్షన్ దగ్గర పరిస్థితి ఆగంఆగంగా ఉంది. మైత్రివనం బస్టాప్ మొత్తం వరద నీటిలో మునిగిపోవడంతో అప్పటి దాకా అక్కడున్న జనం దూకేసి ఆ బిల్డింగ్ వైపు వెళ్లారు. ఇక.. సిటీలోని ఇతర ప్రాంతాల విషయానికొస్తే.. నాంపల్లి స్టేషన్ రోడ్?లోని కామత్ హోటల్?లోకి వరద నీరు చేరింది.




దీంతో.. హోటల్?లో లంచ్ చేయడానికి వెళ్లిన కస్టమర్లు అక్కడే చిక్కుకుపోయారు. వర్షం ఆగిపోయాక.. వరద ప్రభావం తగ్గాక కస్టమర్లు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిసర ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. భారీగా కురుస్తున్న వర్షానికి రోడ్లతో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మోండా మార్కెట్, క్లాక్ టవర్, ఎంజీ రోడ్డు, బేగంపేట్, రసూల్ పుర, బోయిన్ పల్లి, తిరుమల గిరి, మారేడు పల్లి, అడ్డగుట్ట, మెట్టు గూడ, సీతాఫల్ మండితో పాటు తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం కురిసింది.

హైదరాబాద్ సిటీలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు వరద కాలువలుగా మారిపోయాయి. కూకట్ పల్లి అల్విన్ కాలనీ తులసీ నగర్?లో రెండు బైక్స్ వరదలో కొట్టుకొచ్చాయి. భారీ వర్షానికి నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 నుంచి.. విరించి సిగ్నల్ వైపు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గంట పాటు అడుగు కూడా వాహనాలు కదలకపోవడంతో వాహనదారులు నరకం చూశారు. పైన వర్షం.. కింద ట్రాఫిక్ జాం.. ఇలా రెండు విధాలుగా వాహనదారులు యాతన పడ్డారు.

# అనిల్ అంబానీకి ఈడీ షాక్.. డజనుకు పైగా బ్యాంకులకు నోటీసులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**రిలయన్స్ గ్రూప్స్ విడిపోయిన తర్వాత అనిల్ అంబానీని కష్టాలు వీడడం లేదు. ముఖేష్ అంబానీ అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అతిపెద్ద సామ్రాజ్యాన్ని ఏర్పరిచినా అనిల్ అంబానీ మాత్రం రోజు రోజుకు పతనం అంచునకు వెళ్లిపోతూనే ఉన్నారు. రిలయన్స్ కమ్యునికేషన్ దివాలా తీయడంతో సెల్ ఫోన్ టవర్లను అమ్ముకొని అప్పులు కట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన పెట్టిన ఏ బిజినెస్ కూడా సక్సెస్ కాలేదు. అన్న ముఖేష్ అంబానీకి చెందిన జియో, ఆయిల్ కంపెనీలు ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్లాయి. ప్రపంచ కుబేరుల్లో ఇప్పటికీ ముఖేష్ అంబానీ పేరు టాప్ 10లో వస్తూనే ఉంటుంది. కానీ అనిల్ అంబానీ సంపద మాత్రం రోజు రోజుకు తరిగిపోతూనే ఉంది. తరిగిపోవడమే కాకుండా కోర్టులు, నోటీసులు అంటూ మరింత ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి.

### 13 బ్యాంకులకు నోటీసులు..!

ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో ఆయన పాత్రపై ఈడీ దర్యాప్తు చేస్తూనే ఉంది. ఈ దర్యాప్తులో భాగంగానే ఇటీవల అనిల్ అంబానీకి అప్పులు ఇచ్చిన కొన్ని బ్యాంకులకు నోటీసులు జారీ చేసింది. రుణాలకు సంబంధించి పూర్తి వివరాలు కావాలని ఆదేశించింది. 12 నుంచి 13 బ్యాంకులకు నోటీసులు వెళ్లాయి. వీటిలో పబ్లిక్ సెక్టార్ నుంచి ప్రైవేట్ సెక్టార్ వరకు బ్యాంకులు ఉన్నాయి. ఈ బ్యాంకులు రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యునికేషన్స్ వంటి విభాగాలకు భారీగా అప్పులు ఇచ్చాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సింధ్ బ్యాంక్ లు ఉన్నాయని ఆంగ్ల మీడియా ఎన్‌డీటీవీ కథనం వెలువరించింది.

### సంబంధం ఉన్న అందరిపై కేసులు..

అనిల్ అంబానీ గ్రూపుతో సంబంధం ఉన్న పార్థసారథి బిస్వాల్ ను రూ. 3 వేల కోట్ల రుణానికి సంబంధించి మోసం చేశారని గత వారం అరెస్ట్ చేశారు. బిస్వాల్ ట్రేడ్ లింక్ ప్రైవేట్ లి. కంపెనీకి బిస్వాల్ ఎండీ. ఆయనపై పీఎంఎల్ఏ చట్టంను సైతం ప్రయోగించారు. రిలయన్స్ గ్రుపులోని పవర్ సెక్టార్ కు రూ. 68.2 కోట్లకు తప్పులు హామీ పత్రాలను సమర్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. యస్ బ్యాంక్ నుంచి రిలయన్స్ గ్రూప్స్ కు 2017-19 మధ్యలో జారీ అయిన రూ. 3వేల కోట్ల రుణంపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈకేసుకు సంబంధించి ఆగస్ట్ 5వ తేదీన తమ ఎదుట హాజరవ్వాలని గత నెల ఈడీ సమన్లు జారీ చేసింది. విదేశాలకు వెళ్లకుండా లుకౌట్ సర్క్యులర్ ను కూడా జారీ చేసింది. పీఎంఎల్ఏ కింద అనిల్ అంబానీ వాంగ్మూలాన్ని నమోదు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈయనతో పాటు గ్రూప్స్ కు సంబంధించి కొంత మంది ఎగ్జిక్యూటివ్ లకు కూడా సమన్లు జారీ చేయనుంది.

# పవన్ కల్యాణ్ పొలిటికల్ పాపులారిటీ తగ్గిందా? పెరిగిందా?

హైదరాబాద్ పెన్ పవర్:జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎన్నికలకు ముందు ఉన్న పొలిటికల్ పాపులరిటీ ఇప్పుడు ఉందా? లేదా? అన్న చర్చజరుగుతుంది. విపక్షాలు సయితం పవన్ కల్యాణ్ ను అంత తేలిగ్గా విమర్శించడానికి ముందుకు రావడం లేదు. అందుకు ఒకే ఒక ప్రధానకారణం.. పవన్ కల్యాణ్ వెంట లక్షలాది మంది అభిమానులు ఉండటం ఒక కారణమయితే .. మరొకవైపు ప్రధానమైన, అధికారంలోకి రావడానికి ఎక్కువ స్థానాలు గెలిచి పాలన పగ్గాలు చేపట్టడానికి నెలవైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలే కారణం. పవన్ కల్యాణ్ కు గత ఎన్నికల్లో కేవలం అభిమానులు మాత్రమే కాకుండా కాపు సామాజికవర్గం కూడా వెనక నిలబడింది. తమ నేత అధికారంలోకి వస్తారని భావించి అందరూ ఒక్కటయి పవన్ కు సపోర్టు చేశారు.




**ఈ రెండు జిల్లాల్లో...**

అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది గడిచిన తర్వాత పవన్ కల్యాణ్ కు తాము చొక్కాలు చించుకుని మద్దతిచ్చినా తమ వైపు చూడటం లేదన్న బాధ కాపు సామాజికవర్గంలో వ్యక్తమవుతుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కాపు సామాజికవర్గం తీవ్రమైన అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. పవన్ కల్యాణ్ కు మద్దతిచ్చినందు వల్ల తమకు ప్రత్యేకంగా జరిగిన ఉపయోగం లేదని, తమ ప్రయోజనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలోనూ పవన్ కల్యాణ్ సరిగా వ్యవహరించడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తమకు న్యాయపరంగా దక్కాల్సిన పథకాలు కూడా అందడం లేదని వారు వాపోతూ కామెంట్స్ పెడుతున్నారు.

**పథకాలు.. పదవులు...**

అధికారానికి రావడానికి తామే ప్రధాన కారణమని తెలిసినా పవన్ కల్యాణ్ మాత్రం దానిని పట్టించుకోకుండా కేవలం ఉప ముఖ్యమంత్రి గానే ఉంటూ కూటమి ప్రభుత్వంలో ఒక మంత్రిగానే వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వారిలో ఏర్పడిందంటున్నారు. తమకు అవసరమైన సాయం చేయలేనప్పుడు మనోడు అనుకోవడం కూడా వృధాయేనని బహిరంగంగా కామెంట్స్ చేస్తున్నారు. కనీసం రాజకీయ పదవులు కావచ్చు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కావచ్చు. తమను దూరం పెట్టినా కూడా పవన్ ప్రశ్నించడం లేదని అంటున్నారు. అయితే పవన్ కల్యాణ్ సన్నిహితులు మాత్రం లబ్దిదారుల అర్హత ఉన్నవారందరికీ కులాలు, మతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని, ఇందులో ప్రత్యేకించి సిఫార్సు చేయడం ఉండదని అంటున్నారు. మొత్తం మీద ఏడాది తర్వాత పవన్ పాపులారిటీపై కాపు సామాజికరవర్గంలో చర్చ జరుగుతోంది.

# సోనియాగాంధీ విషయంలో అదే జరిగింది.. డీకే సంచలన వ్యాఖ్యలు..




హైదరాబాద్ పెన్ పవర్:కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురించి పరిచయం అవసరం లేదు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఆయన చేసిన కృషి, చూపిన తెగువ మామూలుది కాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదురొడ్డి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చారు. కేవలం ఆయన విసిరిన పాచికల వల్లే నేడు కర్ణాటక కాంగ్రెస్ హస్తంలో ఉందన్న వాదనలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి. సాధారణ కార్యకర్త నుంచి మొదలైన డీకే జీవితం అంచెలంచెలుగా ఎదిగింది. పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలు ఏర్పాటు చేయడం. వాటిని నిర్వహించడం లాంటివి చేస్తూ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ చూపులో పడ్డారు డీకే శివకుమార్. కన్నడనాట సిద్ధరామయ్యకు మంచి గుర్తింపు ఉంది. ఆయన చాలా సార్లు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగారు. చివరి సారి సైతం 2023లో కాంగ్రెస్ గెలిచింది. ఈ గెలుపు నేపథ్యంలో పార్టీ ఎవరికి సీఎం పదవి ఇస్తుందోనని అంతా ఆశగా ఎదురు చూశారు. ఆ సమయంలోనే డీకే శివకుమార్ పేరు బాగా వినిపించింది.

**పార్టీని పదవిలోకి తెచ్చింది అతనే..!**

చివరిసారి శాసన సభ ఎన్నికల్లో అధిక సీట్లు సాధించిన కాంగ్రెస్ సిద్ధరామయ్యను సీఎం చేసింది. డీకే శివకుమార్ కు డిప్యూటీ సీఎం ఇచ్చింది. అప్పటి నుంచి చాలా సందర్భాల్లో డీకే సీఎం కాబోతున్నారంటూ పుకార్లు రావడం ప్రారంభమైంది. సిద్ధ రామయ్య, పార్టీ పెద్దలు సైతం ఇది కేవలం పుకార్లు మాత్రమేనని తానే సీఎం అంటూ చెప్పుకస్తున్నారు. అయితే.. కొన్నాళ్లు సీఎం సిద్ధరామయ్య, ఆ తర్వాత డీకే అన్నట్లుగా పార్టీలో అంతర్గతంగా ప్రచారం జరుగుతూనే ఉంది. ఎప్పుడు ఈ చర్చ వచ్చినా పార్టీ తొక్కిపెడుతూ వచ్చింది. ఇటీవల మళ్లీ ఇదే ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు డీకేను సీఎం మార్పు విషయంలో స్పందించాలంటూ కోరారు. దీనికి ఆయన స్పందించారు.

**డీకే వ్యంగ్యాస్త్రాలు..**

పదవి అనుభవించిన వారికంటే త్యాగం చేసిన వారికే ఎక్కువ గౌరవం ఉంటుందని ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు సిద్ధ రామయ్యను ఉద్దేశిస్తూ అన్నట్లు చర్చ జరుగుతోంది. ఇది చెప్పిన ఆయన సోనియా గాంధీ త్యాగం గురించి మాట్లాడారు. 2004లో సోనియా గాంధీ అతిపెద్ద త్యాగం చేసిందని, తనకు అధికారం ముఖ్యం కాదని ప్రధాని పదవిని సైతం వదులుకుందని చెప్పుకచ్చారు. కానీ ఇప్పటికీ చిన్న చిన్న పదవులను కూడా వదులుకునేందుకు కొందరు ఇష్టపడడం లేదని.. కనీసం అధికారంను పంచుకునేందుకు సైతం ఇష్టపడడం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు నేరుగా సిద్ధ రామయ్యను ఉద్దేశించనవేనని కర్ణాటకకు మొత్తం అవగతమే.

**డీకే వ్యాఖ్యలతో కన్నడనాట జోరుగా చర్చ..**

డీకే శివకుమార్ నర్మగర్భంగా మాట్లాడడం కన్నడనాట చర్చకు దారి తీసింది. సీఎం పదవి గురించే డీకే మాట్లాడారని తెలుస్తోంది. పదవి పంపకం గురించి మొదలే పార్టీలో చర్చ జరిగిందా..? సిద్ధ రామయ్య పదవిని వదులుకునేందుకు ఎందుకు ఇష్టపడడం లేదు.. దాదాపు రెండేళ్లు పూర్తయిన తర్వాత ఈ టాపిక్ రావడంపై కొంత చర్చ నడుస్తోంది.

## హైదరాబాద్ లో మూడు గంటల నుంచి కుండపోత వర్షం




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో భారీ వర్షం కురుస్తుంది. క్యుములోనింబస్ మేఘాలతో కుండపోత వర్షం పడుతుంది. హైదరాబాద్ నగరంలో రెండు గంటల నుంచి భారీ వర్షం కురుస్తూనే ఉంది. హైదరాబాద్ ను నల్లటి మేఘాలు కమ్ముకున్నాయి. ఎటు చూసినా నగరంలో వర్షం దంచి కొడుతుంది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమయిన వర్షం ఇంకా కురుస్తూనే ఉంది. రాబోయే రెండు నుంచి మూడు గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

**షేక్ పేట్ లో అత్యధికంగా...**

హైదరాబాద్ షేక్ పేట్ లో 7.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. హైదరాబాద్ లోని మాదాపూర్, కొండాపూర్, కూకట్ పల్లి, చందానగర్, మియాపూర్, అమీర్ పేట్, లక్డీకాపూల్, ఆబిడ్స్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, మొహిదీపట్నం, ఎల్బీనగర్, మలక్ పేట్, సరూర్ నగర్, హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తుంది. ఈరోజు కురిసిన భారీ వర్షం కారణంగా రహదారులపై నీరు నిలిచిపోయింది. అనేక చోట్ల ట్రాఫిక్ స్థంభించి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

**నాలాలు పొంగి...**

ఆఫీసుల నుంచి పాఠశాలలు వదలే సమయం కావడంతో అందరూ ఒక్కసారిగా వర్షం పడటంతో ఇంటికి చేరేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నాన్ స్టాప్ వర్షంతో నాలాలు కూడా పొంగిపొరలుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైడ్రా, ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయి చర్యలు చేపట్టారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో నీరు నిల్వకుండా అవసరమైన చర్యలు తీసుకున్నారు. రాజధాని హైదరాబాద్ రహదారులు వరదను తలపిస్తున్నాయి. భారీ వర్ష సూచనతో ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలు కూడా ఇళ్లను వదిలి బయటకు రావద్దని సూచించారు.

## మా కోడలు ఇప్పుడు కో చైర్ పర్సన్... మురిసిపోయిన చిరంజీవి!

ఎ**హైదరాబాద్ పెన్ పవర్:**మెగాస్టార్ చిరంజీవి తన కోడలు ఉపాసన తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ హబ్ కో–చైర్‌పర్సన్‌గా నియమితులైన సందర్భంగా సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. 'మా కోడలు ఇప్పుడు తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కో–చైర్‌పర్సన్' అంటూ ఎంతో మురిసిపోయారు. ఈ మేరకు శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. ఉపాసన నియామకం పట్ల తాను ఎంతో సంతోషంగా ఉన్నానని చిరంజీవి పేర్కొన్నారు. ఈ పదవి ఒక గౌరవంతో పాటు గొప్ప బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడల పట్ల ఉపాసనకు ఉన్న అభిరుచి, నిబద్ధత గురించి ప్రస్తావిస్తూ ఆమె ఈ కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు."ప్రియమైన ఉపాసన, నీ నిబద్ధత, అభిరుచితో మన రాష్ట్రంలోని అపారమైన క్రీడా ప్రతిభను వెలికితీయడంలో, వారిని ప్రోత్సహించడంలో ఎంతగానో దోహదపడతావని నేను కచ్చితంగా నమ్ముతున్నాను. క్రీడాకారులను అగ్రస్థానానికి చేర్చే విధానాల రూపకల్పనలో నీ పాత్ర కీలకం అవుతుంది. దేవుడి ఆశీస్సులు నీకు ఎల్లప్పుడూ ఉంటాయి" అని చిరంజీవి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అటు, మెగా అభిమానులు, నెటిజన్లు కూడా ఉపాసనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాలకు గుడ్ న్యూస్...ఇక వర్షాలు కుమ్మేస్తాయట




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు పడతాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి కొనసాగుతున్నందున దాని ప్రభావంతో రెండు రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. అయితే తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మాత్రమే పడతాయని పేర్కొంది. ఆగస్టు రెండో వారం నుంచి మాత్రం తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని కూడా వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అప్పటి వరకూ తేలికపాటి జల్లులు మాత్రమే కురుస్తాయని తెలిపింది


**వానలు లేకపోవడంతో...**

ప్రస్తుతం వానలు లేకపోవడంతో ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగా పెరిగాయి. ఉక్కపోత కూడా పెరిగింది. పగటి పూట పది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకూ ఎండలు దంచి కొడుతున్నాయి. మళ్లీ సాయంత్రానికి కొద్దిగా చల్లబడినట్లు కనిపించినా ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో విద్యుత్తు వినియోగం కూడా గణనీయంగా పెరిగిందని వాతావరణ వాఖ చెప్పింది. వానలు లేకపోవడంతో ప్రాజెక్టుల వద్ద ఎత్తిన గేట్లను కూడా తిరిగి మూసేశారు. నాగార్జున సాగర్ కు ఆదివారం పర్యాటకుల పోటెత్తారు. కానీ గేట్లను అన్నింటినీ మూసివేశారు. ప్రాజెక్టుల్లో నీరు నిల్వ పెరగకపోవడంతో దిగువకు విడుదల చేయడాన్ని నిలిపేశారు.

**ఆగస్టు 5వ తేదీ నుంచి...**

మరొకవైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత వానలు మొహం చాటేశాయి. దీంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. అయితే ప్రాజెక్టులు నిండి నీరు విడుదల చేస్తారని భావించినా ఇప్పుడు అవి కూడా తగ్గుముఖం పట్టడంతో సాగుకు ఇబ్బందులు అయ్యే అవకాశముందని అంటున్నారు. కానీ ప్రస్తుతం అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న రెండు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశముందని, అప్పుడు వర్షాలు దంచి కొడతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 5 తర్వాత నుంచి మోస్తరు వర్షాలు, రెండో వారం నుంచి భారీ వర్షాలు పడతాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

# కాళేశ్వరం కమిషన్ రిపోర్టులో ఏముంది? ఇక యాక్షన్ లోకి సర్కార్ దిగనుందా?




**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం కమిషన్ నివేదిక గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారుల తీరును తప్పుపట్టినట్లు తెలిసింది. ఈరోజు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. మూడు బ్యారేజీల నిర్మాణలకు ఎలాంటి అనుమతులు లేవని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. సరైన ప్లానింగ్ లేదని, డిజైన్ లో కూడా లోపాలు ఉన్నట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చింది. సుందిళ్ల, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీ నిర్మాణంలో పూర్తిగా కేసీఆర్ దే బాధ్యత అని కమిషన్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. వాప్కోస్ నివేదికను కూడా గత ప్రభుత్వం తొక్కి పెట్టి బ్యారేజీ నిర్మాణం చేపట్టిందని కమిషన్ అభిప్రాయపడినట్లు చెప్పింది.


**అనేక తప్పిదాలు...**

బీఆర్ఎస్ నేతలతో పాటు అధికారుల తప్పిదాలను కూడా కాళేశ్వరం కమిషన్ తన నివేదికలో ఎత్తి చూపింది. టర్న్ కీ పద్ధతిలో బ్యారేజీల నిర్మాణం చేపట్టాలని సెంట్రల్ వాటర్ వర్క్స్ కమిషన్ సూచించినా దానిని పట్టించుకోకపోవడంపై కమిషన్ అభ్యంతరం తెలియజేసింది. తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదంటూ నాటి బీఆర్ఎస్ నేతలు సమర్థించుకునే ప్రయత్నం చేసిందని కూడా కమిషన్ తన నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. వానకాలం ముందు కానీ, తర్వాత కానీ బ్యారేజీ ప్రాజెక్టులకు నిర్వహణ పనులు సక్రమంగా నిర్వహించలేదని పేర్కొన్నట్లు కమిషన్ తెలిపినట్లు తెలిసింది. మూడు బ్యారేజీల్లో సమస్యలు వచ్చాయని చెప్పింది. కొత్త రాష్ట్రం ఆర్థిక స్థితిగతులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని కూడా కమిషన్ అభిప్రాయపడింది.

**పదహారు మందిని తప్పుపడుతూ...**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు, నిర్మాణంలో జరిగిన లోపాలకు పూర్తి బాధ్యత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన కారణమని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అభిప్రాయపడింది.కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడానికి మొత్తం పదహారు మంది కారణమని కమిషన్ నివేదికలో చెప్పినట్లు తెలిసింది. నిపుణుల కమిటీ నివేదికను నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు పట్టించుకోలేదని కూడా తెలిపింది. బ్యారేజీ లోకి నీరు నింపడమే అవి దెబ్బతినడానికి కారణమని కమిషన్ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టింది. ఇందుకు కారణం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్ అని పేర్కొన్నారు. మరొకవైపు బీఆర్ఎస్ నేతలు మాత్రం కేవలం రాజకీయకక్ష కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టును విమర్శిస్తున్నారంటుంది. ఏదైనా తాము న్యాయపరంగా ఎదుర్కొంటామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అయితే ఈరోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో నివేదికపై చర్చించి ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# హైదరాబాద్ సిటీలో క్లౌడ్ బరస్ట్.. ఆకాశానికి చిల్లు పడ్డట్టు వర్ష బీభత్సం




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సిటీలో వర్ష బీభత్సం వణికించేసింది. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లు పడిన వర్షం జనాన్ని భయపెట్టింది. మేఘాలు బద్దలయ్యి.. కుండలతో నీళ్లు పోసినట్లు పడిన వానకు హైదరాబాద్ సిటీ షేక్ అయ్యింది. సోమవారం సాయంత్రం 3 గంటల తర్వాత కురిసిన వర్షం.. వర్ష బీభత్సం అంటే ఇదీ అని చూపించింది. 2025, ఆగస్ట్ 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి పడుతున్న వర్షం దెబ్బకు.. హైదరాబాద్ సిటీ రోడ్లు జలమయం అయ్యాయి. ప్రధాన రోడ్లన్నీ నదులను తలపించాయి. ఆ ఏరియా.. ఈ ఏరియా అని తేడా లేదు. హైదరాబాద్ నగర శివార్లు మొదలుకుని సిటీ మొత్తం వర్షం దంచిపారేసింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి నాన్ స్టాప్?గా వర్షం కురుస్తూనే ఉంది. క్లౌడ్ బరస్ట్ అంటే ఇదేనేమో అని నగరవాసులు అభిప్రాయపడ్డారు. ఐటీ కారిడార్?లోని ప్రాంతాలు చెరువులను తలపించాయి.

గాలిలో పెరిగిన తేమ శాతం కారణంగా నగరంలో సోమవారం సాయంత్రానికి క్యూమిలో నింబస్ మేఘాలు ఏర్పడ్డాయి. క్యూమిలో నింబస్ మేఘాల కారణంగా నగరంలో కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకూ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ఏరియాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, పంజాగుట్ట, అమీర్ పేట్, ఖైరతాబాద్, ఎస్ ఆర్ నగర్, బోరబండ, ఎర్రగడ్డ, సనత్ నగర్ పలు ప్రాంతాల్లో వర్షం పడింది. బషీర్ బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి, నారాయణగూడ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తూనే ఉంది.

వానొస్తే.. ట్రాఫిక్ జామ్?లకు ఐటీ కారిడార్ కేరాఫ్?గా మారింది. మాదాపూర్, గచ్చిబౌలి, నానక్ రాంగూడ ఐటీ హబ్‌గా ఉండగా ట్రాఫిక్ సమస్య అదే స్థాయిలో ఉంది. అరగంట వాన పడితే చాలు.. మెయిన్ రోడ్లన్నీ చెరువుల్లా మారుతున్నాయి. సోమవారం కూడా ఇదే పరిస్థితి కనిపించింది. శిల్పారామం ఎదురు బస్టాప్?, కొత్తగూడ బస్టాప్?, మాదాపూర్?బాటా షోరూం, నెక్టార్?గార్డెన్?, రాయదుర్గం మెట్రో స్టేషన్ కింద, బయోడైవర్సిటీ జంక్షన్, ఐఐఐటీ ఎదురుగా, గచ్చిబౌలి ఏఈ ఆఫీస్, రాడిసన్?హోటల్, ఐకియా వెనకాల రోడ్డుపై వరదనీరు నిలిచిపోతుండటంతో క్లియర్ అవ్వడానికి గంటల కొద్దీ సమయం పడుతుంది. మూడు, నాలుగు లేన్ల రోడ్డులో కార్లు, బస్సులు, బైకులు ఒకటి, రెండు లేన్లలో వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది.

జేఎన్‌టీయూ నుంచి ఐకియా మీదుగా బయోడైవర్సిటీ రూట్ రెండు వైపులా, షేక్?పేట్?నుంచి ఖాజాగూడ మీదుగా గచ్చిబౌలి రూట్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి రూట్?అంతా ట్రాఫిక్ ?నిలిచిపోయింది. వాన పడితే లింగంపల్లి రైల్వే అండర్? బ్రిడ్జి మునిగిపోతున్న పరిస్థితి. ఆఫీసుల నుంచి బయల్దేరి సమయానికి వర్షం పడటంతో ట్రాఫిక్ కారణంగా వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.

## ముంబైలో టెస్లా తొలి సూపర్ ఛార్జింగ్ స్టేషన్.. ఫుల్ ఛార్జ్‌కి ఎంత ఖర్చవుతుందంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాకు చెందిన ప్రముఖ ఈవీ కార్ల తయారీ దిగ్గజం టెస్లా ఎట్టకేలకు గత నెలలో భారత మార్కెట్లలోకి ఉడుగుపెట్టింది. ముంబైలో తన తొలి షోరూం కూడా ఓపెన్ చేసింది. ఈ క్రమంలో మొదటగా టెస్లా తన మోడల్ వై కార్లను ఇండియన్ మార్కెట్ల కోసం అందుబాటులోకి తీసుకొచ్చింది.

షోరూం ప్రారంభించిన వారాల వ్యవధిలోనే టెస్లా తన సూపర్ ఛార్జింగ్ స్టేషన్లను కూడా ముంబైలో ప్రారంభించింది. బంద్రా కుర్లా కాప్లెక్స్ ఏరియాలో దీనిని తెరవగా.. రానున్న కొద్ది వారాల్లో ముంబైలోని లోవర్ పరేల్, థానే, నవీ ముంబై ప్రాంతాల్లో ఈ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు టెస్లా ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా నాలుగు డీసీ సూపర్ ఛార్జింగ్ స్టాల్స్, అలాగే నాలుగు డెస్టినేషన్ ఏసీ ఛార్జింగ్ స్టాల్స్ ఓపెన్ చేసింది.

**ఫుల్ ఛార్జ్ చేయటానికి కాస్ట్..**

మోడల్ వై కార్ బ్యాటరీ పవర్ 250కిలోవాట్లు. సూపర్ ఛార్జర్ ద్వారా దీనిని ఛార్జ్ చేయటానికి కిలోవాట్ కు రూ.24 చొప్పున అంటే మొత్తం రూ.1500 ఖర్చవుతుందని కంపెనీ వెల్లడించింది. ఇదే క్రమంలో వాల్ ఛార్జర్ ద్వారా కిలోవాట్ కి రూ.14 చొప్పున ఖర్చవుతుందని కంపెనీ వెల్లడించింది. కంపెనీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై చాలా ఆటోలవర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సూపర్ ఛార్జర్ ద్వారా టెస్లా మోడల్ వై కార్లను కేవలం 20 నిమిషాల్లో 10 శాతం నుంచి 80 శాతానికి ఛార్జింగ్ చేయవచ్చు. అలాగే కేవలం 15 నిమిషాల ఛార్జింగ్ పెడితే 300 కిలోమీటర్ల మైలేజీని పొందవచ్చని కంపెనీ చెబుతోంది. ఇక సాధారణ ఏసీ ఛార్జర్ల ద్వారా మోడల్ వై బ్యాటరీని ఫుల్ ఛార్జ్ చేయటానికి దాదాపు 12 గంటల సమయం పడుతుందని కంపెనీ వెల్లడించింది.

## తిరుమలకు ఎప్పుడు వెళితే శ్రీవారిని తనివి తీరా చూడొచ్చంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. సోమవారం కావడంతో భక్తుల రద్దీ పెద్దగా లేదు. గత కొద్దిరోజులుగా తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుక నిత్యం వేల సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకుంటారు. అయితే ఆగస్టు నెల ప్రారంభం నుంచి కొంత భక్తుల రద్దీ తగ్గుతూ వస్తుంది. మే పదిహేనో తేదీ నుంచి జులై నెలాఖరు వరకూ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగింది. తిరుమలలో శ్రీవారి హుండీ ఆదాయం కూడా భారీగా పెరిగిందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చెబుతున్నారు.

**సీజన్ తో సంబంధం లేకుండా....**

గతంలో తిరుమలలో కేవలం వేసవి కాలంలోనే భక్తులతో రద్దీగా కనిపించేది. కానీ ఈరోజుల్లో రద్దీకి ఒక సీజన్ లేకుండా పోయింది. నిరంతరం భక్తుల రాకతో తిరుమల వీధులన్నీ కళకళలాడుతున్నాయి. గోవింద నామస్మరణలతో మారుమోగిపోతున్నాయి. తిరుమలలో ఎంత మంది భక్తులు వచ్చినా వారికి స్వామి వారి దర్శనం సులువుగా లభించేలా చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలతో పాటు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

**ఆరు కంపార్ట్ మెంట్లలోనే...**

ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని ఆరు కంపార్ట్ మెంట్లలోనే భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం ఏడున్నర గంటలకు టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం పన్నెండు గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చెబుతున్నారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు ఐదు గంటల సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం రెండు నుంచి మూడు గంటల సమయం పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 82,628 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 30,339 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 4.25 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

# మన పోపుల పెట్టె పవర్ ఫుల్... మసాలా దినుసులతో దీర్ఘాయుష్షు!

- వంటగదిలోని మసాలాలతోనే సంపూర్ణ ఆరోగ్యం
- రుచి మాత్రమే కాదు, రోగనిరోధక శక్తిని పెంచే దినుసులు
- పసుపు, మిరియాల కలయికతో ఎన్నో రెట్లు అధిక ప్రయోజనాలు
- జీర్ణక్రియ, షుగర్ నియంత్రణలో జీలకర్ర, మెంతుల పాత్ర
- సప్లిమెంట్లు అక్కర్లేదు, తక్కువ మోతాదులోనే అద్భుత ఫలితాలు
- మన సంప్రదాయ విజ్ఞానానికి సైన్స్ జై కొడుతున్న వైనం




**హైదరాబాద్ పెన్ పవర్:** మన భారతీయ వంటగది కేవలం రుచికరమైన వంటకాలకు కేంద్రం మాత్రమే కాదు, అదొక అద్భుతమైన ఆరోగ్య కేంద్రం కూడా. తరతరాలుగా మన పెద్దలు వంటల్లో వాడుతున్న సుగంధ ద్రవ్యాలు కేవలం రుచి, వాసనకే పరిమితం కాదని, అవి మనల్ని ఆరోగ్యంగా ఉంచే గొప్ప ఔషధాలని ఆధునిక శాస్త్రవేత్తలు సైతం ఇప్పుడు నిర్ధారిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లో ఉండే 'మసాలా డబ్బా'లోని దినుసులు రోగనిరోధక శక్తిని పెంచి, అనేక అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.

**అద్భుతాలు చేస్తున్న పోపుల దినుసులు!**

పసుపులో 'కర్క్యుమిన్' అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలో వాపులను, నొప్పులను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. దీనికి మిరియాలు తోడైతే దాని శక్తి ఇరవై రెట్లు పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు. మిరియాల్లోని 'పైపరీన్' అనే పదార్థం పసుపులోని గుణాలను శరీరం పూర్తిగా గ్రహించేలా చేస్తుంది. అందుకే పసుపు వాడిన ప్రతిచోటా చిటికెడు మిరియాల పొడి వాడటం మన సంప్రదాయంలో భాగమైంది. జీర్ణ సమస్యలతో బాధపడేవారికి జీలకర్ర, సోంపు దివ్యౌషధాలుగా పనిచేస్తాయి. భోజనం తర్వాత వీటిని తీసుకోవడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి, ఆహారం తేలికగా అరిగేలా చేస్తాయి. ఇక మెంతులు రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. వీటిలోని పీచుపదార్థం చక్కెర నెమ్మదిగా విడుదలయ్యేలా చేసి మధుమేహాన్ని నియంత్రిస్తుంది. అలాగే, ధనియాలు శరీరంలోని కొవ్వు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి తోడ్పడతాయి. ఆవాలను నూరినప్పుడు విడుదలయ్యే ఎంజైమ్‌లు క్యాన్సర్ నిరోధక గుణాలను ఉత్తేజపరుస్తాయని సైన్స్ చెబుతోంది. ఈ ప్రయోజనాలన్నీ పొందడానికి ప్రత్యేకంగా సప్లిమెంట్లు వాడాల్సిన అవసరం లేదని, ఈ దినుసులు రోజూ వంటల్లో అర చెంచా నుంచి ఒక చెంచా మోతాదులో వాడితే సరిపోతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు. మన పూర్వీకులు అందించిన ఈ ఆరోగ్య వారసత్వాన్ని కొనసాగించడం ద్వారా నిత్యం ఆరోగ్యంగా ఉండవచ్చని వారు సూచిస్తున్నారు.

# ఇళ్లు, ఆఫీసుల్లోనే ఉండండి.. బయటకు రావొద్దు : హైదరాబాద్ సిటీ పోలీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. ఆకాశం నుంచి నీళ్లు కుమ్మరిస్తున్నట్లు.. మేఘాలకు చిల్లు పడినట్లు నాన్ స్టాప్ గా వర్షం కురుస్తోంది. కుమ్యులో నింబస్ మేఘాలతో రాజధాని ప్రాంతం అంతా చీకట్లు కమ్ముకున్నట్లు వాతావరణం మారిపోయింది. వాటర్ ఫాల్స్ దగ్గర ఎంత నీటి ధార ఉంటుందో అంత ఎత్తున నీళ్లను కుమ్మరిస్తోంది ఆకాశం. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. సోమవారం (ఆగస్టు 04) మధ్యాహ్నం తర్వాత మొదలైన వాన ఆగకుండా కంటిన్యూగా కురుస్తూనే ఉంది. భారీ వర్షానికి దూరంలో ఉన్న వాహనాలు, బిల్డింగులు కూడా కనిపించే పరిస్థితి లేదు. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు.

భారీ వర్షం కురుస్తుండటంతో ఇళ్లల్లో ఉన్నవాళ్లు బయటికి వెళ్లవద్దని సూచించారు హైదరాబాద్ సిటీ పోలీసులు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రమాదానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు. డయల్ హండ్రెడ్ ను వినియోగించుకోవాలని సూచించారు.

# బ్యాక్ గ్రౌండ్ దద్దరిల్లుతోందిగా.. వీడి దుంపతెగ.. ఇంత మందితో సంబంధాలా?




**హైదరాబాద్ పెన్ పవర్:** వెంకటేష్ నాయుడు మామూలోడు కాదు. అన్ని పార్టీలు, సినిమా వాళ్లతో అతనికి సంబంధాలున్నాయని ఫొటోలు వెల్లడిస్తున్నాయి. అతను ఒక పవర్ బ్రోకర్ గా చెబుతున్నారు. దాదాపు 35 కోట్ల రూపాయల నగదు ను లెక్కించే వీడియో బయటపడటంతో ఎవరీ వెంకటేశ్ నాయుడు అన్న చర్చ జరుగుతుంది. వెంకటేశ్ నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి. అతను ప్రయివేటు ఫ్లైట్ లలో తిరుగుతూ పారిశ్రామికవేత్తలకు కావాల్సిన పనులు చేయించిపెడుతుంటాడు. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఫొటోలు దిగడంతో పాటు వారిని మంచి చేసుకోవడం వెంకటేష్ నాయుడు కు వెన్నతో పెట్టిన విద్య. అయితే వెంకటేష్ నాయుడు లెక్కిస్తున్న 35 కోట్ల రూపాయల క్యాష్ ఎవరికి చెందిందన్న దానిపై లోతుగా సిట్ అధికారులు విచారిస్తున్నారు. లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అనుచరుడుగా ఉన్నారు.

**రెండు వేల నోట్లు ఉండటంతో...**

కానీ ఈ నోట్ల కట్టల్లో రెండు వేల రూపాయల నగదు కూడా ఉండటంతో ఇది ఎప్పుడు తీసిన వీడియో అన్న దానిపై చర్చ జరుగుతుంది. రెండు వేల కోట్ల రూపాయల నోట్ల రద్దయిన తర్వాత తీసిన ఫొటోనా? అంతకు ముందు తీసిన ఫొటానా? అని అనుమానిస్తున్నారు. ఎన్నికలకు ముందు నందిగామలో పట్టుబడిన క్యాష్ కూడా వెంకటేష్ నాయుడు నిందితుడిగా ఉన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కు సంబంధించిన నగదా? లేక మరైదనా క్యాషా? అన్న కోణంలో సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, సెలబ్రిటీలతో సత్సంబంధాలు పెంచుకుంటూ నగదును మళ్లించడంలో వెంకటేష్ నాయుడు దిట్టగా పేరుపొందారంటున్నారు.

**ఎవరు అధికారంలో ఉంటే...?**

2019లో వైసీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలకు వెంకటేష్ నాయుడు చేరువయ్యాడు. వారికి అనుకూలంగా పనిచేశాడంటున్నారు. తర్వాత 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే టీడీపీ నేతలతో కూడా కలసి తిరగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. వారితో కూడా దిగిన ఫొటోలు ఇప్పుడు వైసీపీ సోషల్ మీడియాలో పెడుతున్నారు. అయితే ఇతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని పనులు చేయించుకుంటూ, చేసి పెడుతూ వారికి లబ్ది చేకూరుస్తుంటాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వెంకటేష్ నాయుడు ను విచారిస్తే తప్ప పూర్తి విషయాలు వెలుగుచూసే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఇతని బ్యాక్ గ్రౌండ్ చూసి పోలీసు అధికారులే బిత్తరపోతున్నారు. రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. మొత్తం మీద భారీ నగదుతో ఉన్న వెంకటేష్ నాయుడు వీడియో వైరల్ గా మారింది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ కాబినెట్ తాజా నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించింది. దీనిపై మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు వివరించారు. 2016లో మొదలయిన ప్రాజెక్టులను 2019లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చామని కేసీఆర్ చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో ప్రాజెక్టు పడిందని అనేక సంస్థలు విచారణ చేసి నివేదికలు ఇచ్చాయని, డిజైన్, ఆపరేషన్, మెయిన్ టెనెన్స్ లో లోపాలున్నాయని గుర్తించాయని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ను నియమించామన్నారు. 14.03.2024 న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ను ఏర్పాటు చేశామని రేవంత్ తెలిపారు.




**అసెంబ్లీ సమావేశాల్లో...**

665 పేజీల కమిషన్ నివేదికను మంత్రివర్గ సమావేశంలో ఆమోదించామన్న రేవంత్ రెడ్డి ఊరు మార్చి, పేరు మార్చి, అక్రమాలకు పాల్పడిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కూలిపోయిందని, దీనికి బాధ్యులైన ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రమేయం పై కమిషన్ నివేదికలో చర్చజరిగిందన్నారు. ఈ కమిషన్ రిపోర్టును అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి అందరి అభిప్రాయాలను తెలుసుకోవాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కమిషన్ నివేదికపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాసనసభ సమావేశాల్లో అందరి అభిప్రాయాలను తెలుసుకుంటామని చెప్పారు.

**పునాదుల్లోనే లోపాలు...**

తొలుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో చాలా లోపాలున్నాయని ఎన్డీఎస్ఏ చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో పేర్కొందని అన్నారు. డిజైన్, ప్రాజెక్టు నిర్వహణ, నిర్మాణంలో లోపాలున్నాయని కమిషన్ చెప్పిందన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పునాదుల్లోనే లోపాలున్నాయని తెలిపింది. రుణాలు తీసుకొచ్చే విషయంలోనూ గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెప్పారు. ప్రజాధనాన్నికాంట్రాక్టరుకు కట్టబెట్టడానికి ప్రాజెక్టు అంచనాలను రివైజ్ చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసిందని తెలిపారు. రాజకీయ కక్షలు కాదని, వ్యక్తిగత కక్షలుకు తావివ్వకుండానే కమిషన్ నివేదికను చర్చకు పెట్టడం జరిగిందన్నార.

**అధిక వడ్డీలకు రుణాలను తెచ్చి...**

అధిక వడ్డీలకు ఎనభై నాలుగు వేలకోట్ల రూపాయలను రుణాలుగా తెచ్చారన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చడంలో కేసీఆర్ దే కీలక పాత్ర అని కమిషన్ తేల్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం లేదని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తెలిపింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తొమ్మిది సార్లు హరీశ్ రావు పేరు ప్రస్తావించారన్నారు. జలవనరుల కోసమే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజాధనం దుర్వినియోగం చేయడంపైనే పీసీ ఘోష్ కమిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతెలిపారు. భారీ స్థాయిలో అవినీతి జరిగిందని కమిషన్ తేల్చిందని భట్టి విక్రమార్క తెలిపారు.

# టీడీపీకి ఏబీవీ తలనొప్పి.. రిటైర్డ్ డీజీని దారి తెచ్చుకోవడం ఎలా?



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విపక్షానికి మించిన రీతిలో స్వపక్షం నుంచి విమర్శలు ఎదుర్కొంటుండటం చర్చనీయాంశం అవుతోంది. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విధానాలను తప్పుబడుతూ రిటైర్డ్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు ప్రత్యేక కార్యాచరణకు దిగడం సంచలనం రేపుతోంది. తెలుగుదేశం పార్టీతో ఆయనకు నేరుగా సంబంధాలు లేకపోయినా, రాష్ట్రంలో ఆయనను టీడీపీ నుంచి వేరుగా చూసిన పరిస్థితి లేదని అంటున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు, అవమానాలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ కేడర్ ఏబీవీతో బాగా కనెక్ట్ అయింది. దీంతో ఆయన వాదనను టీడీపీ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. అయితే ఇప్పుడు ఆయన టీడీపీ ప్రభుత్వానికే ఎదురు తిరుగుతున్నట్లు వ్యవహరిస్తుండటంతో కలకలం రేగుతోందని అంటున్నారు.ఏబీవీ వైఖరిని గమనిస్తున్న టీడీపీ హైకమాండ్ ఆయన విషయంలో ఏం చేయాలో తేల్చుకోలేకపోతోందని అంటున్నారు. కొద్ది నెలల క్రితం తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు ఏబీవీ. అంతేకాకుండా తన ప్రధాన లక్ష్యం మాజీ ముఖ్యమంత్రి జగన్ అంటూ స్పష్టం చేశారు. అయితే ఆయన గురి తప్పి ఎక్కువగా టీడీపీనే టార్గెట్ చేస్తున్నారని పసుపు సైన్యం వాపోతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదిస్తున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన కాదని చెబుతున్న ఏబీవీ.. ఓ ఇంజనీరింగ్ సంస్థ తన సొంత ప్రయోజనం కోసం ఈ ప్రాజెక్టును ప్రతిపాదిస్తోందని ఆయన ఆరోపిస్తున్నారు. బనకచర్ల వల్ల రాష్ట్ర ప్రజలకన్నా ఎక్కువగా మాజీ ముఖ్యమంత్రి జగన్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే లాభపడతారని ఏబీవీ వాదిస్తున్నారు.

కొద్ది రోజుల క్రితం విజయవాడ వేదికగా బనకచర్లపై తన ఆలోచనలను బయటపెట్టిన ఏబీవీ మరికొంత మంది మేథావులతో కలిసి బనకచర్ల ప్రాజెక్టును విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బనకచర్లపై ప్రభుత్వం ముందుకు వెళితే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం లేవనెత్తుతామని అప్పట్లో హెచ్చరించారు. అయితే ఏబీవీ హెచ్చరికలను ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదని భావిస్తున్న ఆయన తాజాగా ప్రాజెక్టు బాట పేరిట రాయలసీమ ప్రాంతంలో పర్యటించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. దీంతో ఏబీవీ వైఖరిపై టీడీపీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రిటైర్డ్ డీజీతో ఎందుకొచ్చిందీ తలనొప్పి అంటూ టీడీపీ నేతలు తమ అంతర్గత సంభాషణల్లో చర్చించుకుంటున్నారు. హైకమాండ్ ఒకసారి ఆయనతో మాట్లాడితే సరిపోతుంది కదా? అంటూ సలహాలిస్తున్నారు.

వాస్తవానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏబీవీతో కొంత గ్యాప్ వచ్చిందని ప్రచారం జరుగుతోంది. టీడీపీ సానుభూతిపరుడిగా ముద్రపడిన తాను గత ఐదేళ్లు తీవ్ర ఇబ్బందులు పడ్డానని, ఇప్పుడు కూడా తనకు మేలు జరగడం లేదని ఏబీవీ అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. దీనిపై కొద్ది రోజుల క్రితం ఒక ట్వీట్ లో తన ఆవేదన ఆయన వెల్లగక్కారు. తనకు జరిగిన ఆర్థిక నష్టాన్ని పూడ్చడానికి మంచి ప్రభుత్వానికి తొమ్మిది నెలలు పట్టిందని ఆయన ఆ ట్వీట్ లో చురక వేశారని అంటున్నారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి ఆయనను సంతృప్తి పరిచేలా అన్ని చర్యలు తీసుకున్నా, ఏబీవీ ఆందోళన బాట వీడకపోవడమే ఆసక్తి రేపుతోంది. అయితే ఏబీవీ సన్నిహితులు మాత్రం ఆయన పోరాటం కూటమి ప్రభుత్వంపై కాదని, కేవలం బనకచర్ల ప్రతిపాదనపైనే వ్యతిరేకంగా ఉన్నారని అంటున్నారు. బనచర్లవల్ల రాష్ట్రం మరింత అప్పుల పాలవుతోందన్న ఆవేదనతోనే ఆయన ఆలోచనలు పంచుకుంటున్నారని అంటున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే ప్రజలు ఒకే ప్రభుత్వాన్ని స్థిరంగా గెలిపించాలని కోరుతున్నారని గుర్తు చేస్తున్నారు. అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదన విరమించుకోవాలన్న డిమాండ్ తోనే ఏబీవీ ఒత్తిడి పెంచుతున్నారని చెబుతున్నారు.